# ఆమె ప్రేమను జయించింది

- దుర్గాభాస్కర్

టంగ్...టంగ్... గడియారం ఏడుగంటలు కొట్టింది.

మాధవి ఉలిక్కిపడింది. ఓసారి గడియారం వంక చూసింది.

'స్వప్న ఇంకా రాలేదు.

మామూలుగా ఆరుగంటలకే వచ్చేసేది' అనుకుంటూ డ్రాయింగ్ హాల్లోకి వచ్చి సోఫాలో కూర్చుంది.

ఫోన్ మ్రోగింది. 'స్వప్నేమో' అనుకుంటూ తీసింది.

"హలో... నేనండీ మురళిని"

"ఓ మీరా. ఆయనింకా ఆఫీసు నుండి రాలేదు"

"ఓకే తరువాత చేస్తాను లెండి"

"అలాగే" రిసీవర్ పెట్టేసింది. అలవాటైన మురళి గొంతు గుర్తు పట్టలేనంతగా కంగారుగా వుంది మాధవి. ఉస్సూరమంటూ మళ్లీ సోఫాలో కూర్చుంది గేటు చప్పుడైనప్పుడల్లా తలెత్తి వాకిట్లోకి చూస్తూ.

మాధవి ఆడపడుచు స్వప్న. మాధవికి స్వప్నకి నాలుగేళ్ల తేడా. అత్తమామలు కాలం చేయడంతో వదిన అయినా తల్లిలా చూసుకుంది. వదినంటే స్వప్నకి కూడా ఎంతో చనువు, ప్రేమ, గౌరవం ఏర్పడ్డాయి.

పెళ్లయి 12 సంవత్సరాలైనా మాధవి కడుపు పండలేదు.

ఆడపడుచునే కూతురుగా అమితమైన ప్రేమతో చూసుకుంటూ వచ్చింది. గేటు చప్పుడుకు ఆలోచనలకు అంతరాయం కలిగింది. లోపలికి వెళ్లి ఫ్రిజ్‌లోంచి బీన్స్ స్వప్నకిష్టమని తీసి తరగడం మొదలుపెట్టింది. మళ్లీ ఆలోచనలు ముసురుకున్నాయి.

'ఏమిటబ్బా స్వప్న ఇంకా రాలేదు? ఏమిటి ఈ మధ్య ఈ పిల్ల ప్రవర్తనలో మార్పు కన్పిస్తోంది?' అనుకుంది.

గలగలపారే సెలయేరులాంటి స్వప్న నడక, మాట అన్నిట్లోనూ ఏదో మార్పు గోచరిస్తోందామెకు.

'ఇంతకుముందు ఎలా ఉండేది? ఇదివరకులా నాతో మాట్లాడడంలేదు. భోజనం చేసాక చెయ్యి కడుక్కొని ఇదివరకులా నా చీర చెంగుతో తుడుచుకోవడంలేదు. 'రా వదినా.. కాసేపు కబుర్లు చెప్పుకుందాం' అంటూ పొద్దుపోయేవరకూ తన గదిలో కూర్చోబెట్టుకునేది. బోల్డన్ని కబుర్లు చెప్పేది.

అలాంటిదీమధ్య 'గుడ్‌నైట్' అంటూ గదిలోకి వెళ్లిపోయి తలుపు వేసేసుకుంటోంది.

'అదేమిటోయ్ దేవిగారు ఇంత త్వరగా వచ్చేసారు.? పాపాయి చెంగు వదిలిందా?' అంటూ ఆయన కూడా ఆట పట్టించారు మొన్న.

ఎందుకు స్వప్న తనకు దూరమవుతోంది? అని బెంగ పడిపోయింది మాధవి. కొంపదీసి ప్రేమలో పడలేదు కదా. ఆ మాటే ఓసారి భర్త శేఖరంతో అంది.

"ఆ... దాని మొహం. మనం దాన్ని ఎలా పెంచాం? అలాంటి పని చేయదోయ్" అని తేలిగ్గా కొట్టి పారేసాడు శేఖరం. భార్య మాటను అంతగా పట్టించుకోలేదు. చెల్లెలిపైన మితిమీరిన వాత్సల్యంతో అతనికి భార్య మాటలు అంతగా రుచించలేదు.

గేటు చప్పుడుకు తలెత్తిన మాధవికి స్వప్న కనిపించగానే 'హమ్మయ్య' అనుకుంటూ మనసులోనే దేవుణ్ణి కూడా తలచుకుంది. పెంచిన ప్రేమ మరి.

"ఏమిటమ్మా ఇంత లేటు? నాకెంతో టెన్షనో తెలుసా? ఎనిమిదవుతోంది" అంటూ ఎదురువెళ్లి చేతిలోని టిఫిన్ బాక్స్, బ్యాగ్ అందుకుంది.

"అబ్బా ఏమిటొదినా లోపలికి రాకుండానే ప్రశ్నలు?"

మాధవి మనసు చివుక్కుమంది.

'ఆమాత్రం తను అనకూడదా? స్వప్నకు మాత్రం తన ఆత్రుత తెలియదా?' అనుకుంది. గతం గుర్తుకు వచ్చింది.

* * *

కొన్నాళ్ల క్రితం ఓసారి ఆఫీసునుంచి ఇలానే లేట్‌గా వచ్చినప్పుడు ఏమన్నది? "సారీ వదినా! ఉద్యోగంలో చేరాక కాలేజీలోలాగా టైమయిందని విడిచిపెట్టి రాలేముగా. మా బాస్ కొత్తాయన. బెంగుళూరు బ్రాంచి నుంచి ప్రమోషన్ మీద వచ్చారు. కొత్తకదా. కాస్త బాసిజం ఎక్కువ. పని అయితేగానీ కదలడానికి లేదు. రేపటినుంచి త్వర త్వరగా వర్క్ కంప్లీట్ చేసుకుని నువ్వు నా కోసం ఎదురు చూసేలోగా వచ్చేస్తా" అంటూ తన భుజాలు ఆప్యాయంగా నొక్కుతూ హాలులోకి వెళ్లింది.

"ఔనూ! మొన్న చేసిన తొక్కుడులడ్డులు ఏమైనా ఉన్నాయా? అన్నీ పతిదేవుడికే సమర్పించేసుకున్నావా?" అంటూ తనను మాట్లాడనివ్వకుండా చేసింది.

మరి ఇవాళ తను మాట్లాడుతుంటే వినుక్కుని దూరంగా వెళ్లిపోతోంది.

బాధపడుతూనే సాధ్యమైనంత త్వరగా సంగతేమిటో తెలుసుకోవాలని నిర్ణయించుకుంది మాధవి.

* * *

స్వప్న ప్రేమలో పడింది.

సహోద్యోగి సుధాకర్ ఆమెనాకర్షించాడు. అది అసహజం కాదు, అందగాడు, మంచి పొడుగు, మళ్ళీ చూడాలనిపించే పర్సనాలిటీ. స్వప్నకు అతనితో పరిచయం స్నేహంగానూ, స్నేహం ప్రేమగానూ మారింది.

అతన్ని ఒక్కరోజైనా చూడకుండా ఉండలేకపోతోంది. ఆఫీసుకు రాగానే అతగాడు పలకరించకపోతే చిన్నబుచ్చుకునేది. పలకరిస్తే పులకరించిపోయేది. సుధాకర్ మితభాషి. వర్క్‌లో ఎఫీషియంట్ అని బాస్ మెచ్చుకోవడం స్వప్నకు తెలుసు.


సుధాకర్ పని చేసే సెక్షన్ వేరు. తొలి పరిచయం తలచుకుంటే స్వప్నకు ఇప్పటికీ ఆశ్చర్యంగానే వుంటుంది.

క్రమంగా మాట పట్టింపులు, అలకలుగా మారాయి. అలకలు ఆకర్షణగా మారాయి.

అలా పెరిగిన స్నేహం క్రమంగా ప్రేమ అయి అది ముదిరి పాకాన పడింది. ప్రతిక్షణం సుధాకర్ ధ్యాసే.

అతన్ని చూడాలి. మాట్లాడాలి. మరింత చేరువ కావాలి. అతన్నుంచి తన మనసును మరల్చుకోలేక పోతోంది.

అతను కూడా ప్రేమలతను పెంచాడు. రాను రాను సుధాకర్ లేనిదే బ్రతకలేననే నిర్ణయానికి వచ్చింది స్వప్న.



పెళ్లికి అన్నగానీ, వదినగానీ అభ్యంతరం పెట్టరేమో! ఆధునిక భావాలుగల కుటుంబం. పెద్దన్నయ్యది కూడా ప్రేమ వివాహమే.

ఈ ఆలోచనలతో దాదాపు ఆరునెలలుగా సతమతమవుతూ చివరకు అన్నయ్య వదినలకు చెప్పాలని నిశ్చయించుకుంది స్వప్న.

కాకపోతే వదిన వాళ్ళు చెప్పిన సంబంధం వద్దన్నందుకు బాధపడతారేమో!

అలా అని తను సుధాకర్‌ను వదులుకోలేదు అనుకుంది.

సుధాకర్ కూడా స్వప్నను చూడకుండా ఉండలేకపోయేవాడు. ఒక్కరోజు రాకపోతే ఆమెకోసం వెదికేవాడు.

సెలవు పెడితే స్వప్నను చూడలేకపోతానని భయపడేవాడు.

***

సుధాకర్ ప్రేమలో పడి అన్నయ్య తెచ్చిన సంబంధం వద్దని ఎలా చెప్పాలా అనే ఆలోచనలతో, భయం, విసుగు, బాధ అన్నీ కలిపి వింతగా ప్రవర్తించడం మాధవి కనిపెట్టేసింది.

ఓ రోజు నిలదీసి అడిగింది.

"ఔను వదినా! నీకు చెప్పాలనే అనుకున్నా. అతడు చాలా మంచివాడు. నేనంటే చాలా ఇష్టం. మంచి ఉద్యోగం, ఆఫీసులో మంచి పేరుంది"

"అందుకేనా షికార్లు కొడుతూ ఇంటికి లేట్‌గా రావడం?"

"అది కాదు వదినా. మీరు బాధపడతారేమోనని"

"అలాగయితే ఆ బెజవాడ సంబంధం చేసుకోవచ్చుగా. నీ మంచికోరే చెప్పున్నాను"

"లేదు వదినా. చేసుకుంటే సుధాకర్‌నే చేసుకుంటాను" స్వప్న కళ్లనిండా నీళ్ళు.

"నేను అతను లేకుండా బ్రతకలేను" ఏడవడం మొదలుపెట్టింది.

"మీ అన్నయ్యకి వాళ్ళ సంబంధం బాగా నచ్చింది. నువ్వు సుఖ పడాలనేగా మా తాపత్రయం?"

"ఏం వదినా! సుధాకర్‌కి మాత్రం ఏం తక్కువ? అందగాడు, మంచివాడు, పెద్ద ఉద్యోగం. వేలెత్తి చూపడానికి ఒక్క చెడ్డ అలవాటు కూడా లేదు. నా మనసు అతన్ని తప్ప వేరే ఎవర్నీ అంగీకరించడంలేదు. అతనికి కూడా నేనంటే ప్రాణం"

"పెళ్లి మాట అనుకున్నారా?"

"లేదు వదినా. మీకు చెప్పకుండా ఆ ధైర్యం చేయలేకపోయాను"

"నా బంగారు స్వప్న. నాతల్లి. ఈ విషయం వింటే మీ అన్నయ్య కూడా గర్వపడతారు" అంటూ సంతోషంతో కావలించుకుంది మరదల్ని మాధవి.

"మంచిరోజు చూసి మీ అన్నయ్యని మాట్లాడమంటాను"


"నన్ను అర్థం చేసుకునే వదిన దొరకడం నా అదృష్టం"





## ఉత్సాహం

అక్షయ్‌కుమార్ ఎంతో చలాకీ ఉన్న నటుడు. అతనితో కలిసి సినిమాలు చేయాలని హీరోయిన్లు ఎంతో ఉత్సాహపడతారు. ఇదిలా ఉంటే అక్షయ్ బెటర్‌హాఫ్ ట్వింకిల్ మాత్రం భర్తలోని మంచితనం గురించి ఎంతో ఎక్కువగా చెబుతోంది. 'మన పురుషాధిక్య సమాజంలో ఇంత ఫ్రీగా ఉండే వ్యక్తులు చాలా తక్కువ' అని చెప్పే ట్వింకిల్‌ఖన్నా భర్తని ప్రాణానికి ప్రాణంగా చూసుకుంటోంది. అన్నట్టు ట్వింకిల్ ఈమధ్య 'వైట్ విండో' పేరుతో ఓ లైఫ్‌స్టయిల్ స్టోర్‌ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. తన ఖాళీ సమయాన్ని భార్యకి చేదోడువాదోడుగా ఉండేందుకు వినియోగిస్తున్నాడు అక్షయ్. 'ట్వింకిల్‌తో నా జీవితం ఎంతో బావుంది. ఏ విషయాన్నైనా పరస్పరం చర్చించుకున్నాకే నిర్ణయిస్తాం' అంటున్నాడు.




"పిచ్చిదానా! నీ సంతోషమే నా సంతోషం. ఇకలే. ముఖం కడుక్కో. నా ఫ్రెండ్ వస్తోంది మనింటికి. అర్చన వాళ్ళాయనకి ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయిందిట. ఫోన్ చేసింది. చూడాలనివుంది తననూ. ఎన్నో ఏళ్ల తరువాత కలుసుకుంటున్నాం. తన పెళ్లికి నేను వెళ్లలేకపోయాను కూడా'

అర్చన వచ్చింది. మాధవి మరదల్ని పరిచయం చేసింది.

చాలా స్నేహపూర్వకంగా మాట్లాడింది స్వప్నతో.

మొదటి కలయికలోనే అర్చనంటే స్వప్నకు ఇష్టం ఏర్పడింది.

కబుర్లతో గడిచిపోయింది సాయంత్రం.

"బయలుదేరతానింక మాధవీ. నేనే వచ్చి ఓరోజు మిమ్మల్ని మా ఇంటికి తీసికెడతా" అంది అర్చన.

***

ఆఫీసులో స్వప్నకు ఏమీ తోచడంలేదు. సుధాకర్ టూర్ వెళ్లాడు.

సుధాకర్ సెక్షన్‌లో పని చేసే నిర్మల సుధాకర్, స్వప్నలు కలిసి తిరగడం గమనిస్తూనే వుంది. అయితే స్వప్న, సుధాకర్ పట్ల పెంచుకున్న ప్రేమ చాలా గాఢమైందని, జీవితం పంచుకోవాలని నిర్ణయించుకుందనిగానీ, తెంచుకోలేనంతగా ప్రేమలత ను పెంచుకుందని నిర్మలకు తెలియదు. సుధాకర్ లేనందువల్ల కాసేపు నిర్మలతో గడిపింది స్వప్న.

లంచ్ టైంలో... స్వప్నకు మతిపోయింది నిర్మల మాటలు విని.

'వైగాడ్! సుధాకర్‌కు పెళ్లయిందా? ఒక కొడుకు కూడానా? నిజమా? మరి అతడెందుకు చెప్పలేదు. అంటే నాలాగా అతను నన్ను ప్రేమించలేదా? పెళ్లి చేసుకోవాలనే భావన లేదా?' షాక్ తిన్నట్టయింది.

ఉడుకుమోత్తనంతో ఏడుపు వచ్చింది.

పెదవిని పంటితో నొక్కి దుఃఖాన్ని ఆపుకుని ఎలాగో నిర్మల దగ్గర్నుంచి బయటపడింది. ఇంటికి వచ్చింది.

వదిన వాళ్ళ ఫ్రెండ్ అర్చన వచ్చింది. అంతా కలసి సినిమాకెళ్లారు.

కాసేపైనా ఈ పిడుగులాంటి వార్త గురించిన ఆలోచనల నుంచి తప్పించుకుని రిలాక్స్ అవచ్చునీ, వద్దంటే వదిన కారణం గుచ్చి గుచ్చి అడుగుతుందని వాళ్లతోపాటు సినిమాకి వెళ్లింది స్వప్న.

సినిమాలో హీరోయిన్‌ను భర్త అన్యాయం చేసాడు. వదిలేసి మరో అమ్మాయిని చేసుకున్నాడు.

ఇంటర్వెల్ అయ్యేటప్పటికి తలనొప్పి ఇంకా ఎక్కువైంది స్వప్నకి.

రిలాక్స్ కావచ్చనుకుంటే ఇక్కడా తన సమస్యేనా?

ఎంత మోసం? సుధాకర్ కూడా కావాలనే తనకి పెళ్లి అయిన విషయం దాచాడు. ఎందుకిలా అన్యాయం చేస్తారు మగవాళ్ళు? మనసు అదే ఆలోచన చుట్టూ తిరుగుతోంది.

"ఏం స్వప్నా! అలా వున్నావ్?" అర్చన అడిగింది.

"ఈ సినిమా చూస్తే మగవాళ్లంటేనే అసహ్యం వేస్తోంది"

"అలా తిట్టేస్తే ఎలా? ఆడవాళ్ళు మాత్రం ఆలోచించవద్దూ? మనసు పారేసుకునేముందే జాగ్రత్తపడాలి"

అర్చన మాటలు ఆత్మ పరిశీలనకు శ్రీకారం చుట్టాయి.

ఔను. పెళ్లి చేసుకుందామని అనుకున్నదీ, అన్నదీ మొదట తనే.

పెళ్లయిందని చెప్పేలోగానే అతనిపట్ల ప్రేమ పెరగడం, మరచిపోలేక చిత్రవధను అనుభవించే స్థితికి వచ్చేసింది తను.

సినిమా అయిపోయింది. అన్యమనస్కంగానే ఇల్లు చేరుకుంది.

నిద్ర వస్తోందని వెంటనే తన బెడ్‌రూమ్‌లోకి వెళ్లిపోయింది.

కంటిమీద నిద్రలేదు స్వప్నకు. కంటినిండా నీళ్ళు.

***

మర్నాడు సుధాకర్‌తో మాట్లాడింది. పార్కులో కలుసుకుంది సుధాకర్‌ని స్వప్న.

అతన్ని చూడగానే-

"మీకు పెళ్లయిందని ఎందుకు చెప్పలేదు. ఈ విషయం తెలిసి నేనెంత కుమిలిపోతున్నానో తెలుసా?" అంటూ చేతుల్లో మొహం దాచుకుని కుమిలి కుమిలి ఏడ్చింది స్వప్న.

సుధాకర్ అనుకున్నంతా అయింది. కంగారుగా "ప్లీజ్ స్వప్నా" అన్నాడు.

"ఎందుకు నాలో ఆశలు రేపారు? మిమ్మల్ని నేనెలా మర్చిపోగలను? నా మనసు నా వశంలో లేదు. మీతో జీవితం ఊహించుకుని ఆశల సౌధాలు నిర్మించుకున్నానే? నన్నింతవరకూ ఎందుకు రానిచ్చారు చెప్పండి?" నిలదీసింది స్వప్న.

"స్వప్నా ప్లీజ్! నీ బాధ నాతో చెప్పుకున్నావు, నా బాధ ఎవరితో చెప్పుకోను? నాకు పెళ్లయిందని చెప్పకపోవడం తప్పే? కానీ కావాలని దాచలేదు. నీ ప్రేమను పోగొట్టుకోలేక మౌనంగా ఉండిపోయాను స్వప్నా. నువ్వు లేకుండా నా బ్రతుకు దుర్భరం. నన్నపార్థం చేసుకోకు. నిన్ను వదులుకునే శక్తి నాకు లేదు. నన్ను నమ్ము" అని ప్రాధేయపడ్డాడు.

చెయ్యి పట్టుకుని దీనంగా చూస్తున్న అతనిని విడిపించుకుని పిచ్చిదానిలా అయోమయంగా ఇల్లు చేరుకుంది స్వప్న.

వాస్తవం తెలుసుకోకుండా స్వప్న లోకంలో విహరించే ఇలాంటి ఎందరో వనితల ప్రతినిధి ఈ స్వప్న.

ఇంటికి వచ్చి తను ఆలస్యంగా తెలుసుకున్న నిజాన్ని వదినతో చెప్పి బావురుమంది.

కానీ సుధాకర్‌పై మక్కువ చంపుకోలేకపోతోంది.

"నా భార్యను కన్విన్స్ చేస్తాను. నీవు లేకపోతే నేను బ్రతకలేను అంటున్నాడు వదినా" అంటూ ఏడ్చింది.

"పిచ్చిదానా! నీకేం ఖర్మ రెండవ భార్యగా వెళ్లడం. అసలు భార్యంటే ఒక్కరే. మొన్న క్లబ్ పార్టీకి వెళ్లినప్పుడు విన్నావుగా వసంతను అందరూ ఎంత హీనంగా చూసారో?"

ఆ రోజు సంఘటన గుర్తు చేసుకుంది స్వప్న.

"ఆవిడెవరండీ?" ఎవరో అడిగారు.

"ఎవరూ? ఆ టక్కులాడా? రావుగారిని వలలో వేసుకుంది ఆ వసంత. సిగ్గులేదు. డబ్బుంది కదాని వెంటపడింది. మగవాడికేం నష్టం. ఉంచుకున్నాడు. ఇద్దర్నీ మెయిన్‌టెయిన్ చేస్తున్నాడు. ఇదిగో ఇలా క్లబ్బులకూ పార్టీలకు వెంటేసుకు తిరుగుతాడు. ఆ చీరలూ, నగలూ..."

"చీరలూ, నగలూ షోకేగానీ క్లబ్బులూ, పార్టీలకేగానీ మొన్న వాళ్ల చుట్టాలింట్లో పెళ్లయితే పెద్దావిడ్నే తీసుకెళ్లాడుగానీ ఈవిడకెక్కడిదా గౌరవం?"

"ఇదిగో మనలో మన మాట. ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ కూడా అయిందట. పిల్లాజెల్లా అని ఆశ పెట్టుకోవద్దని నాలుగు తన్ని మరీ చెప్పాడుట. దాంతో షాకయి తట్టుకోలేక తాగుడు కూడా అలవాటు చేసుకుంది"

అదంతా రివైండ్ చేసి వేసిన సినిమా రీల్ లాగా బుర్రలో తిరిగేసరికి కళ్ళు తిరిగినట్లయింది స్వప్నకి.

"వదినా" అంటూ వళ్లో వాలిపోయి బావురుమంది.

"మనసును సుధాకర్ నుంచి మళ్లించుకోవడానికి ప్రయత్నించినా మనసు నా మాట వినడం లేదు. చచ్చిపోదామనిపిస్తోంది. సుధాకర్‌ని చంపేద్దామనిపిస్తోంది"

"పిచ్చిదానా! అతని తప్పు మాత్రం ఏముంది? పెళ్లి విషయం నీవూ చెప్పలేదు, అతనూ నీలాగే మనసు పారేసుకుని చెప్పలేకపోయాడు. నీకు తెలిశాక బయటపడ్డాడు"

"కాదు వదినా ఇప్పటికీ నన్నే ప్రేమిస్తున్నాడు"

"కావచ్చు. కాదనను. కానీ పిచ్చి తల్లీ ప్రేమ వేరు, పెళ్లి వేరు"

"ఏమిటో వదినా. నా తల పగిలిపోతోంది. ఎలా మర్చిపోవాలి? ఎలా ఎలా?" వెక్కి వెక్కి ఏడ్చింది స్వప్న.

"ఇప్పుడలాగే వుంటుంది. నా మాట నమ్ము. కొన్నాళ్లకి మనసు అదే సర్దుకుంటుంది"

వదిన మాటలు స్వప్నకు వినిపిస్తున్నా తన ఆలోచనలతో తల వేడెక్కిపోతోంది. అవమానంతో తల వాలిపోతోంది.

తల్లిలాంటి వదినను బాధ పెడుతున్నందుకు సిగ్గుతో కృంగిపోయింది.

స్వప్నను కోరుకుని ప్రేమించి, బతిమిలాడి విసిగి వేసారిన రవి మనసులో మెదిలాడు స్వప్నకు.

ఆమె నిరాకరించినా ఇప్పటికీ పెళ్లి చేసుకోకుండా స్వప్నను మర్చిపోలేక పిచ్చివాడిలా అయిపోయాడు.

ఎందరినో తను నిరాకరించింది. కానీ విచిత్రం, విధి వైపరీత్యం తను ప్రేమించిన వ్యక్తి... ఓహ్ ఏం చేయను భగవాన్!

సుధాకర్‌కు పెళ్లయిన విషయం అతడు నాతో ఎందుకు చెప్పలేదు? స్వప్న రాత్రంతా వెక్కి వెక్కి ఏడుస్తూనే వుంది.

దిక్కు తోచక మనసు మరల్చుకోలేక మతిపోయినట్లుగా తయారైంది. తిండి, నిద్ర ధ్యాసలేదు. బాధ, అవమానం... అవే ఆలోచనలు... ఏం చేయాలి? ఎలా? ఎలా?

"పెళ్లయి ఒక కొడుకు కూడా వున్న వ్యక్తిని పెళ్లి చేసుకోవడం అపరాధం కదా. అది తెలిసి కూడా ఇంకా ఎందుకమ్మా ఈ పట్టుదల? మెల్లగా అతడిని మరచిపోవాలి. నాతల్లి కదూ రా అమ్మా. నువ్వు అన్నం తినకపోతే నేనూ మీ అన్నయ్యా తినం.

## వాయిదాలు

"నాకో వజ్రాల నెక్లెస్ తెచ్చి ఇవ్వండి" ఆర్డర్ వేసింది జడ్జిగారి భార్య.

"వజ్రాల నెక్లెసా? అది...అది..." నసిగాడు జడ్జి.

"అంతటితో ఆపండి. ఇదేం కోర్టు కాదు వాయిదాలు వేయడానికి" కోపంగా అంది జడ్జిగారి భార్య.

**–కలవకుంట్ల గురునాథపిళ్లై** (మదనపల్లె)

## నటన

"సినిమాలో భిక్షగాడిగా నీ నటన చాలా సహజంగా వుంది. ఎలా చేయగలిగావు?" అడిగాడు సుదర్శన్.

"నేను పుట్టకముందు మా నాన్న అదే వృత్తితో మా కుటుంబాన్ని పోషించాడు" అన్నాడు హర్ష.

## ఫలితం

"రాణీ! మా ఆయన నేను చెప్పిన పనులన్నీ చకచకా చేసేస్తాడు" అంది సావిత్రి.

"నిజమా!" సందేహంగా అడిగింది రాణి.

"నాలుగు లక్షలు పోసి మా ఆయన్ని కొన్నానుగా. అందుకు" అంది సావిత్రి.


**–ఎద్దుల శంకర నారాయణ** (మదనపల్లె)

## పూజ

"ఎవరి పేరు మీద పూజ చేయమంటారు?" అడిగాడు పూజారి.

"ఈరోజు గోవిందం అనే పేషెంట్‌కు ఆపరేషన్ వుంది. అతని పేరు మీద" చెప్పాడు డాక్టర్.

**–కలవర్తి సత్యం** (ఏలూరు)



## అమృతతుల్యమైన 'తల్లిపాలు'

శరీరంలో రోగనిరోధకశక్తి పెంపొందించడంలో తల్లిపాలు పాత్ర ప్రధానమైనదనే విషయం అందరికీ తెలిసిందే. అయితే పలు రకాల ఇన్‌ఫెక్షన్ల నుండి రక్షణ కల్పించడంతో పాటు తల్లిపాలు పసికందులకు అందించే జీవితకాలపు ప్రయోజనాలెన్నో ఉన్నాయని పరిశోధనల ద్వారా వెల్లడైంది.

**గుండెకు రక్షణ:** తల్లిపాలను తాగి పెరిగిన పెద్దల్లో బేడ్ కొలెస్టారాల్ లెవెల్ తక్కువగా ఉన్నట్టు తెలిసింది. శరీరం కొవ్వును అతి తేలికగా త్వరగా కరిగించుకోగలిగే సామర్థ్యం ఏర్పరచుకోవాలంటే పసితనంలో పిల్లలకు పోతపాలు బదులుగా పూర్తిగా చనుపాలనే ఇవ్వాలి. బేడ్ కొలెస్టరాల్ కారణంగా గుండెపోటు, అధిక రక్తపోటు లాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండడం కోసం పసికందుకు వీలైనంత ఎక్కువకాలం, అంటే సుమారుగా రెండు సంవత్సరాల పాటు తల్లిపాలనే ఇవ్వాలి.

**టైప్ టు - డయాబెటిక్ నుండి రక్షణ:** సుమారుగా పుట్టినప్పటి నుండి 12 నెలల వరకు పూర్తిగా తల్లిపాలపైనే ఆధారపడిన పసిపిల్లలు భవిష్యత్తులో యుక్తవయసుకు చేరుకున్నాక డయాబెటిస్ బారిన పడే అవకాశాలు 76 శాతం కంటే తక్కువగా ఉంటాయని కెనెడియన్ అధ్యయనం ద్వారా తెలుస్తోంది. ఇన్సులిన్‌కు కండరాల కణాలను మరింత సెన్సిటివ్‌గా మార్చగలగడంలో తల్లిపాలు సమర్థవంతమైనవి.

**స్థూలకాయం:** పుట్టింది మొదలు 3 నుండి 5 నెలల వరకు తల్లిపాలను ఇస్తే పెరిగిన పిల్లల్లో 'చైల్డ్‌హుడ్ ఒబెసిటీ' చోటు చేసుకునే అవకాశాలు 35 శాతం తగ్గుతాయి.

**-కవిత**

రా తల్లీ రా! నా బంగారు తల్లి కదూ'' మాధవి పరిపరివిధాల ఓదారుస్తూ నచ్చజెప్పు ఉండబట్టలేక స్వప్నను కౌగలించుకుని ఏడ్చింది.

అన్న శేఖర్ కూడా మొదట బ్రతిమిలాడాడు. వినకపోతే మందలించాడు.

కోప్పడ్డాడు. మాట్లాడ్డం మానేసాడు.

స్వప్న ఆఫీసుకు సెలవు పెట్టింది. రోజులు నెలలు గడిచాయి.

స్వప్న దిగులుతో చిక్కి శల్యమైంది. ముఖం కళావిహీనమైపోయింది. బుగ్గలు చారలు కట్టాయి.

బలవంతంగా అన్నం కంచం ముందు కూర్చోబెట్టింది మాధవి.

స్వప్న కన్నీళ్లతో మెతుకులు తడుస్తున్నాయి. ఆ మెతుకుల మధ్య స్వప్న వేళ్ళు కదులుతూ సుధాకర్ పేరును వ్రాస్తున్నాయి.

మాధవి గమనించింది. తల్లిలా పెంచిన ఆమెకు ఇక భరించే శక్తిపోయింది. కోపం వచ్చింది. సుధాకర్‌ను తిట్టింది.

స్వప్న మరింత కోపగించుకుని కంచం దగ్గర్నుంచి లేచి ఏడుస్తూ వెళ్లిపోయింది.

★★★

ఎన్నాళ్లని సెలవు పెట్టగలదు? స్వప్న తిరిగి డ్యూటీలో జాయిన్ అయింది. సుధాకర్ కూడా సెలవులో వున్నాడు.

ఇల్లు షిఫ్ట్ చేస్తున్నాడట. స్వప్న మనసూ, మస్తిష్కమూ సుధాకర్ చుట్టూ తిరుగుతూనే ఉన్నాయి.

అబ్బ ఎంత అందగాడో అంత మోసగాడు. పెళ్లయిందని ఎందుకు చెప్పలేదు. నా ప్రేమని చులకనగా భావించాడా? లేక నేనే అతని స్నేహాన్ని ప్రేమగా భ్రమపడ్డానా? భగవాన్! ఎన్ని ఆశలు పెంచుకున్నాను? ఆత్మ పరిశీలన చేసుకుంది. నాదే తప్పా?

ఔను నాదే తప్పేమో? జీవితాన్ని అతనితో పంచుకోవాలని తను అనుకున్నట్లు చెప్పిందా? చెప్పలేదుగా!




అయితే అది స్త్రీ తప్పు మాత్రమేనా? మగవారికి ఆడవారిలాగా పెళ్లయిన గుర్తులు ఉండవుగా? అతనైనా నిజం చెప్పాలిగా? చెప్పలేదు కనుక తను పొరబడింది.

ప్రేమ సముద్రంలో మునిగి తేలుతూ ఒడ్డుకు వస్తూ వస్తూ వెనక్కి వెనక్కి వెళ్లిపోతోంది స్వప్న.

అతను సన్నిహితంగా మెలగడంతో పెళ్లి అయి వుంటుందన్న ఆలోచన తనకి రాలేదు. కానీ అతడు? మగవాడు? ఎందుకిలా మోసం చేసాడు?

ఏడ్చి ఏడ్చి కళ్లనీళ్ళు కారి కారి కనురెప్పలు బిగిసాయి.

★★★

స్వప్నకు మాధవి ఈ జన్మలో వదినగా పుట్టింది. క్రితం జన్మలో తల్లయి ఉండవచ్చు. లేకుంటే ఆడబిడ్డ జీవితం పాడు కాకుండా సుఖంగా ఉండేలా తీర్చిదిద్దాలని ఎంత తాపత్రయం? ఎంతమంది వదినలు అమ్మలవగలరు?

ఆ రోజు మాధవి స్నేహితురాలు అర్చన వచ్చింది.

చాలావరకు స్వప్న సంగతి మాధవి అర్చనకు ఇదివరకే చెప్పింది.

"హలో స్వప్నా!'' అంటూ పలకరించింది.

"హలో బాగున్నారా?'' అని ముక్తసరిగా పలకరించి లోపలికి వెళ్లిపోయింది స్వప్న.

ఆదివారం కావడంతో స్నేహితురాల్లిద్దరూ స్వప్న గురించే మాట్లాడుకుంటున్నారు. కాసేపయ్యాక బలవంతంగా స్వప్నను పిలిచి తన దగ్గర కూర్చునేలా చేసింది మాధవి.

ఆమె ప్రయత్నానికి అర్చన సహకారం ఊతమిచ్చింది.

మెల్లగా స్వప్నను మాటల్లోకి దించింది అర్చన.

"చూడు స్వప్నా! ఎన్ని సంబంధాలు వస్తున్నాయో తెలుసా నీకు? అన్నయ్య వదిన మాట విని పెళ్లికి ఒప్పుకో''

"ప్లీజ్ అర్చనగారూ!'' అంటూ ఉండగానే స్వప్న కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. భరించలేని వదిన ఓదార్పుగా స్వప్న దగ్గరగా జరిగి కూర్చుంది. స్వప్న చేతిని తన చేతిలోకి తీసుకుంది.

"కాదమ్మా నేను చెప్పేదేమిటంటే అతను అదే సుధాకర్‌కి నువ్వు చెప్పినట్లు నీపై అమితమైన ప్రేమ ఉండవచ్చు. కన్నెపిల్ల కోరుకునే ఎన్నో అర్హతలున్న అతను నీకు తగినవాడే కావచ్చు. కానీ ఒకే ఒక అర్హత అతనికి లేదు. ఆ లోపం ఒక్కటే అందుకనే అతడు నీతో పెళ్లికి అనర్హుడు. అతని కుటుంబం అతనికి వుంటుంది. నీకంటూ ఒక స్థానం ఉండదు. నాలుగురోజుల్లో ఆ వాస్తవాన్ని, దిగజారిన ఆ స్థానాన్ని, దారి తెన్నూ తెలియని నీ జీవితాన్ని తలచుకుని జీవితాంతం కుమిలిపోతావా?

అన్నయ్యా వదిన చెప్పిన సంబంధాల్లో నీకు అన్ని విధాలా నచ్చినది స్వీకరించి నీకొక్కదానికే

స్వంతమైన భర్తతో ఆనందంగా వుంటావా? నిర్ణయం నీ చేతిలోనే వుంది. బాగా ఆలోచించుకో.

రెండో భార్య స్థానం ఎప్పుడూ రెండోదే. మొదటి స్థానం ఈ జన్మలో దక్కదు. ఊబిలో కూరుకుపోయి హాహాకారాలు చేస్తూ మునిగిపోయే వ్యక్తిలా సుధాకర్‌ను చేసుకుంటే తప్పుకోలేక ఇమడలేక నలిగి నలిగి నశించిపోవడానికి నీకేం తక్కువ? అర్హుడైన వ్యక్తిని ప్రేమించాలి కానీ ప్రేమించగానే పెళ్లికి అర్హత అందరికీ రాదు'' అంది అర్చన.

"ఇద్దరూ కలసి నా ప్రాణాలు తీస్తున్నారు? నా మనసు అర్థం చేసుకోరేం? అతనివల్ల నా ప్రేమ ఎంత గాఢమో అర్థం చేసుకోరేం? అతడు భార్యను ఒప్పిస్తానని కూడా అన్నాడుగా!''

"చూసావా! భార్యను ఒప్పిస్తానన్నాడు. కానీ నువ్వు భార్యవు కాలేవు.

ఇరవై నాలుగు గంటలూ నీ సొంతం కాడతను. గతి లేకనో, భర్తపట్ల మితిమీరిన ప్రేమవల్లనో ఒప్పుకునే భార్య విదిలించిన భిక్షగా దొరికిన క్షణికానందంతో అంతమైపోతుంది నీ ప్రేమ'' హెచ్చరించింది అర్చన.

"కాదు కాదు నా ప్రేమ చాలా బలమైనది'' ఆవేశంగా అంది స్వప్న.

"పిచ్చిదానా! అది ఆ ప్రేమ బలం కాదు. బలమైన ఒక బలహీనత. అర్థం చేసుకో. ఎలాగూ మీ అన్నయ్యగారికి ట్రాన్స్‌ఫర్ అయింది. కనుక ప్రయత్నించి నువ్వు కూడా బెంగుళూరుకు ట్రాన్స్‌ఫర్ చేయించుకో.

కొన్నాళ్లకు అన్నీ మర్చిపోతావు. చక్కగా పెళ్లి చేసుకుని సుఖంగా ఉంటావు''

అర్చన ఇలా నచ్చచెప్పడానికి ప్రయత్నించడం, పెంచుకున్న ప్రేమను తెంచుకోలేక కట్టుకున్న ఆశాసౌధాలు ఎక్కలేక ఆక్రోశిస్తూ ఆవేశపూరితంగా స్వప్న వాదించడం... అలా గంటలు గడిచాయి.

శేఖర్ రావడంతో అర్చన వాళ్లింటికి వెళ్లిపోయింది.

***

స్వప్నకు కూడా బెంగుళూరు ట్రాన్స్‌ఫర్ అయింది.

రోజులు నిరుత్సాహంగా గడుస్తున్నాయి స్వప్నకు.

సుధాకర్‌ను మర్చిపోవడానికి ప్రయత్నించమని అర్చన ఉత్తరాలు రాస్తూనే ఉంది స్వప్నకు.

ఆ రోజు కూడా అలాంటి ఉత్తరం వచ్చింది.

"స్వప్నా! యూ ఆర్ మిస్టేకెన్. మళ్లీ మళ్లీ నేను అదే చెబుతున్నా. తప్పులు చేయడం మానవ సహజం. కానీ ఆ తప్పు దిద్దుకోవడం మంచి లక్షణం.

మనసు పారేసుకోవడం ఓ బలహీనత. మర్చిపోవడం ఒక శక్తి. మంచివాడైతే పెళ్లయిందని ముందే చెప్పాలి. కానీ కొందరు పురుషులు చెప్పరు. మనమే తెలివిగా మసలుకోవాలి. నువ్వు తన్ని మర్చిపోవడమే నీ తెలివికి నిదర్శనం. త్వరలో ఒక ఇంటిదానివి, నీ ఇంటిదానవు నీవొక్కతివే అవ్వాలని ఆశిస్తూ నీ పెళ్లి శుభలేఖకు ఎదురు చూస్తూ-''

నీ

అర్చన

***

కాలం గాయాల్ని మెల్లమెల్లగా మాన్పగలిగింది. మోసపోవడానికి అంగీకరించకూడదని గ్రహించింది స్వప్న. తనకంటూ సొంతం అయిన జీవితం కావాలని నిశ్చయించుకుంది. సుధాకర్‌ను మర్చిపోవడానికి తపస్సులాంటిది చేసింది. చివరకు జయించింది.

మాధవికి గుండె బరువు దిగినట్లయింది.

స్వప్న పెళ్లికొప్పుకుంది. శేఖర్ ఆనందానికి అంతులేదు.

స్వప్నను పెళ్లిపీటల మీద పతీ సమేతంగా చూసి ఆనందంతో అక్షంతలు జల్లుతోంది అర్చన.

తలెత్తి చూసిన పెళ్లికూతురు స్వప్న అర్చన పతి స్థానంలో సుధాకర్‌ను చూసి నివ్వెరపోయింది. అర్చన సుధాకర్ భార్య! ఓహ్!

ఒక్క క్షణం నోట మాట రాలేదు.

అంతలోనే తేరుకుని అర్చన పాదాలపై తన చేతులుంచి సజల నయనాలతో ముఖం పైకెత్తి అర్చన వంక చూసింది.

స్వప్న మనోవీధిలో ఎందరో స్త్రీలు... వందలు... వందలు కళ్లముందు కనిపిస్తున్నారు. కదిలిపోతున్నారు. కానీ అర్చన!

ఎంత ఉన్నతమైన వ్యక్తిత్వం!

ఎంతటి నిగ్రహం!

ఎంత తెలివి, ఓర్పు!

తన భర్తను పూర్తిగా తనకే దక్కించుకుంది. మరో స్త్రీ జీవితాన్ని కూడా నిలబెట్టింది.

అందుకే అందరికంటే ఎత్తులో అగ్రసింహాసనాధిష్టురాలైన దేవతగా గోచరించిందింది స్వప్నకు.

ఎవరన్నారు స్త్రీకి స్త్రీయే శత్రువని?

★



# సుందర దరహాసం

క్రికెట్ వ్యాఖ్యానంతో అందరి మన్ననలు పొందిన మందిరాబేడి గుర్తుంది కదూ. ఇప్పుడామె బాలీవుడ్ లో మెరుపులు మెరిపించడానికి సిద్ధమైంది. 'షాదీకా లడ్డూ' పేరుతో డైరెక్టర్ రాజ్ కౌశల్ ఈ చిత్రంలో మందిరాబేడీ, ఆశిష్ చౌదరి, సంజయ్, దివ్యదత్తా, సమీర్ మల్హోత్రా తదితరులు నటిస్తున్నారు. ముంబయ్ పరిసర ప్రాంతాల్లో ఎనభై శాతం షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదలకాబోతోంది. ఈ సినిమాలో మందిరా ఎంతో గ్లామర్‌గా తయారైందంట. బాలీవుడ్‌లో నిలదొక్కుకోవాలంటే ఇలాంటివి తప్పవు మరి. ముందు ముందు ఈ సంగతులన్నీ మందిరాబేడికి అనుభవంలోకి వస్తాయంటున్నారు.

